స్థల వివాదంలో వ్యక్తిపై కత్తితో దాడి

పాపన్నపేట, జూన్ 8, ప్రభాతవార్త: ఇంటి స్థలం విషయంలో ఓ వ్యక్తిపై మరో వ్యక్తి కత్తితో దాడి చేసిన సంఘటన పాపన్నపేట మండల పరిధిలోని లక్ష్మీనగర్ గ్రామంలో చోటుచేసుకుంది. పాపన్నపేట ఎస్ఐ విజయ్‌కుమార్ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని లక్ష్మీనగర్ గ్రామానికి చెందిన పరవస్తు సంగమేశ్వర్ అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన పాపయ్య అనే వ్యక్తికి గత ఏడాది క్రితం గ్రామంలో ఇంటి స్థలాన్ని విక్రయించాడు. అట్టి స్థలం పాపయ్య పేరు మీద రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో గత కొన్ని రోజులుగా ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో పాపయ్య తన స్నేహితుడు అయినా మక్సూద్‌తో కలిసి ఈనెల 4వ తేదీన లక్ష్మీనగర్ శివారులో సంగమేశ్వర్‌పై కత్తితో దాడిచేయడంతో సంగమేశ్వర్ ఎడమ చేతికి గాయమైంది. దీంతో తన భర్త సంగమేశ్వర్‌ను హత్య చేసేందుకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని బాధితుడి భార్య ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని పాపయ్య, మక్సూద్‌లను అదుపులోకి తీసుకుని గురువారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు.

రామతీర్థంలో అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వాలి

జిల్లా కలెక్టర్‌కు మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి లేఖ

పాపన్నపేట, జూన్ 8, ప్రభాతవార్త: రామతీర్థంలో అనర్హులకు డబుల్ బెడ్ రూమ్‌లు కేటాయించారని గ్రామస్తుల నుంచి పెద్ద ఎత్తున వస్తున్న ఆందోళన దృష్ట్యా తక్షణమే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని విచారణ జరిపి దారిద్రరేఖకు దిగువన ఉన్న నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూ మ్‌లను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఇటీవల మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిలు 56 మంది లబ్దిదారులకు డబుల్ బెడ్ రూములను మంజూరు చేస్తూ లబ్దిదారులకు అందజేసిన విషయం విధితమేనన్నారు. రామతీర్థంలో అనర్హులకు అందజేసిన విషయం విధితమేనన్నారు. రామతీర్థంలో అనర్హులకు రెండు పడకల గదులను మంజూరు చేశారని గ్రామస్తులు ఆరోపిస్తూ ఇళ్ల అద్దాలను ధ్వంసం చేసి, ఇళ్లకు తాళాలైతం వేశారని పేర్కొన్నారు. రామతీర్థం గ్రామానికి అధికారుల బృందాన్ని పంపించి విచారణ జరిపించి అనర్హులను తొలగించి అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇప్పించేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఎల్కల్‌లో మాట్లాడుతున్న ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి

రాయపోల్,జూన్8 ప్రభాతవార్త: దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం రాయపోల్ మండల పరిధిలోని నిర్మిం చిన దుర్గమ్మ గుడి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాతనే దేవాలయాలను సిఎం కేసిఆర్ అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.ఆనంతరం కొత్తపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మన్నె కుమార్ సోదరి వివాహానికి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ శ్యామల కుమార్, ఎంపీటీసీ వెంకటయ్య,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గుప్తా, బేగంపేట సర్పంచ్ మద్ద ప్రవీణ్,పిఎసిఎస్ వైస్‌చైర్మన్ రవీందర్‌గౌడ్, తీగుళ్ల స్వామి, ఇప్ప దయాకర్, లచ్చయ్య, బచ్చు శివ, కల్లూరి శ్రీనివాస్,మన్నె ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ కుల వృత్తులు, చేతి వృత్తుల ఆర్థికసాయానికి దరఖాస్తుల ఆహ్వానం : కలెక్టర్

మెదక్ అర్బన్, జూన్8 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల వృత్తులు, చేతి వృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించనుందని, ఇందుకోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షిషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుండి 55 సంవత్సరాల లోపు వయస్సు కలిగి, గ్రామీణ ప్రాంతాలలో ఒక లక్ష 50 వేలు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల లోపు వార్షికాదాయం కలిగిన వారు ఈ ఆర్థిక సహాయం పొందుటకు అర్హులని ఆయన తెలిపారు. అయితే ఈ ఆర్థిక సహాయం కుటుంబంలోని ఒకరికి మాత్రమే వర్తిస్తుందని స్పష్టం చేశారు. అదేవిధంగా గత ఐదు సంవత్సరాల లోపు ఏ ప్రభుత్వ శాఖ ద్వారా ఆర్థిక లబ్ధి పొందినా, 2017-18లో 50 వేల లబ్ధి పొందిన వారు ఇట్టి ఆర్థిక సహాయానికి అనర్హులని ఆయన తెలిపారు. ఆర్థిక సహాయం పొందగోరే కుల వృత్తులు, చేతి వృత్తుల వారు టీఎస్‌వోబీఎంఎంఎస్.సీజీజీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఈ నెల 20 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న తరువాత అట్టి దరఖాస్తు వెంట కుల, ఆదాయ ధృవీకరణ, ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్, పాస్ పోర్టు సైజ్ ఫోటోలను జతపరిచ సంబంధిత మండల పరిషత్, మున్సిపల్ కార్యాలయాలలో ఈ నెల 20 లోగా సమర్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

శానిటరీ ప్యాడ్స్ వినియోగ రహిత సిద్దిపేటే లక్ష్యం : మంత్రి హరీష్‌రావు

మెనుస్ట్రువల్ కప్పులు, క్లాత్ ప్యాడ్‌ల విక్రయ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : శానిటరీ ప్యాడ్స్ వినియోగ రహిత సిద్దిపేటే మన లక్ష్యమని రాష్ట్ర అర్థిక, అరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని సిద్దిపేట పాత బస్టాండులో గురువారం సాయంత్రం జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ, అడిషనల్ కలెక్టర్ ముజామిల్‌ఖాన్, సీపీ శ్వేత, మున్సిపల్ చైర్మన్ మంజులరాజన ర్సు, డీపీఓ దేవకిదేవీలతో కలిసి రాష్ట్రంలోనే తోలి రుతుప్రేమ మెన్స్ట్రువల్ కప్పులు, క్లాత్ ప్యాడ్ ఔట్ లెట్ కేంద్రాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రుతుప్రేమ మెన్స్ట్రువల్ కప్పుల ద్వారా నెలసరి సౌకర్యం, అరోగ్యంగా ఉంటుందన్నారు. అశా కార్యకర్తలు, ఎఎన్ఎంలు, అంగన్‌వాడీ,అర్పీలు సమన్వ యంతో ముందుగా పట్టణంలోని 5 వార్డులను పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని పూర్తియ్యేలా చొరవ చూపాలని అదేశించారు. అయన వెంట డిఎంఅండ్‌హెచ్ఓ కాశీనాథ్, కౌన్సిలర్ సాకి బాల్‌లక్ష్మీ అనంద్ తదితరులు ఉన్నారు.

కోమటిచెరువుపై ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ ఉత్సవం

జిల్లా కేంద్రంలోని సిద్దిపేట కోమటిచెరువు తీరాన దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ, అడిషనల్ కలెక్టర్ ముజామిల్‌ఖాన్, మున్సిపల్ చైర్మన్ మంజుల, పార్టీ నాయకులు, కౌన్సిలర్లు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, కొండం సంపత్‌రెడ్డి, కాటం రఘురామ్, రాజనర్సు, వంగ తిరుమల్‌రెడ్డి, సాకి అనంద్, గుండ్ల యోగి, వినోద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ దయతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి : ఎమ్మెల్యే

రాయపోల్,జూన్8 ప్రభాతవార్త : దుర్గమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యలతో జీవించాలని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. గురువారం రాయపోల్ మండల పరిధిలోని ఎల్కల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్టించారు.ఈ కార్యక్రమానికి విగ్రహా దాత దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి,మొక్కులు చెల్లించుకున్నారు. ఆనంతరం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో రాజారాం మల్లయ్యకు కేంద్ర ప్రభుత్వ పథకంలో భాగంగా ట్రైసైకిల్‌ను అందజేసారు. బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మంకిడి స్వామి, రాష్ట్ర నాయకులు రాజాగౌడ్,క్రిష్ణాగౌడ్, నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో దూసుకుపోతున్న తెలంగాణ

రాష్ట్ర ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్‌రావు

జహీరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త: అభివృద్ధి సంక్షేమ పథకాలతో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా తయారైందని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. గురువారం జహీరాబాద్ సమీపంలోని హోతికే గ్రామ శివారులో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్‌లను ఆయన పరిశీలించారు. అనంతరం ఆరెకటిక భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందరంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ గతంలో జహీరాబాద్ ప్రాంతానికి నీటి సమస్య తీవ్రంగా ఉండేదని గతంలో పనిచేసిన ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్ల ద్వారా నీరు అందిస్తున్నామన్నారు. పేదింటి ఆడపిల్లలకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ ద్వారా లక్ష రూపాయలు ఇస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రంలో ఆసరా పింఛన్లు కేవలం రూ.600 ఇస్తుండగా మన రాష్ట్రంలో రూ.2000 అందజేయడం జరుగుతుందన్నారు. రైతుబంధు, రైతుభీమా, రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ తదితర పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆరెకటిక భవన నిర్మాణానికి రూ.10 లక్షల చెక్కును ఆ సంఘం నాయకులు అందజేశారు. పద్మశాలి భవనానికి నిధులు సరిపోవడం లేదని ఆ సంఘం నాయకులు మంత్రికి తెలపడంతో అదనంగా రూ.50 లక్షలు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. అసంపూర్తిగా నిలిచిపోయిన డబుల్ బెడ్ రూమ్‌లను ఆగస్టు 15వ తేదీలోపు నిర్మించి లబ్దిదారులకు అందజేయాలని కలెక్టర్ శరత్‌ను మంత్రి ఆదేశించారు. అనంతరం ఆదర్శనగర్‌లో ఏర్పాటు చేసిన జంగమ సమాజం సమావేశంలో పాల్గొని జంగమ సంఘం భవన నిర్మాణానికి భూమి కేటాయించడం పట్ల సంఘం సభ్యులు మంత్రిని ఘనంగా సన్మానించారు. అతిథి హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో గౌడ సంఘం భవనానికి భూమి కేటాయిస్తు పత్రాలను ఆ సంఘం నాయకులకు మంత్రి హరీష్‌రావు అందజేశారు. జహీరాబాద్‌లో తన సొంత డబ్బులతో సర్దార్ పాపన్న విగ్రహా ఏర్పాటు చేస్తానని స్థలం కొరకు కలెక్టర్‌ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్, ఎమ్మెల్యే మాణిక్‌రావు, కలెక్టర్ డాక్టర్ శరత్, డిసిఎంఎస్ చైర్మన్ ఎం.శివకుమార్, సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, ఆత్మ కమిటీ చైర్మన్ ఎన్.పెంటరెడ్డి, బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతి సిద్దేశ్వర మహారాజ్, రామయ్య స్వామి, బీఆర్ఎస్ నాయకులు మహంకాళి సుభాష్, అల్లాడి నరసింహులు, నీల వెంకటేశం, సయ్యద్ మోయుద్దీన్, షేక్ ఫరీద్, నామ రవికిరణ్, జి.విజయ్‌కుమార్, మాణిక్, ప్రభుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

ఆరేకటిక భవనానికి శంకుస్థాపన చేస్తున్న హరీష్‌రావు

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి

రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి తన్నీరు హరీష్‌రావు తెలిపారు. గురువారం జహీరాబాద్ సమీపంలోని రంజోల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండస్ యూనివర్సల్ స్కూల్‌ను మంత్రి ప్రారంభించారు. సమావేశంలో ఎంపి బీబీ పాటిల్, ఎమ్మెల్యే మాణిక్యరావు, కలెక్టర్ డాక్టర్ శరత్, బర్దిపూర్ పీఠాధిపతి అవధూత రిగి మహా రాజ్, డీసీఎంఎస్ చైర్మన్ ఎం.శివకుమార్, ఇండస్ పాఠశాల చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

మోడల్ ఆటోనగర్ నిర్మాణం తుది దశకు చేరుకుంది : కలెక్టర్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : మంత్రి హరీష్‌రావు రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉండేలా 25 ఎకరాల స్థలంలో రూ.15 కోట్లతో చేప ట్టిన ఇండస్ట్రీయల్ పార్క్‌లో మోడల్ ఆటోనగర్ నిర్మాణం తుది దశకు చేరుకుందని కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో గురువారం ఆటోనగర్ యూనియన్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత ఆటోనగర్‌లోఉన్న షాప్ ఓనర్లు మాత్రమే అర్హులన్నారు. టిఎస్ఐఐసి సంస్థ పరిశ్రమలకు లీజ్ పద్ధతిలో అందజేస్తారని ట్రేడ్ లైసెన్స్, ఫోటో కాపితో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. సకల సౌకర్యాలతో అత్యంత అధునాతన పద్ధతిలో తీర్చిదిద్దుతున్నందున ఈ ప్లాట్లకు డెవలప్‌మెంట్ రుసుమును మాత్రమే యజమానులు పేరిట రిజి స్ట్రేషన్ చేసుకోవాలన్నారు. టిఎస్ఐఐసి జ్యోతి, రాష్ట్ర మెడికల్ బోర్డు సభ్యులుసాయి రాం పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా కల్తీ విత్తనాలపై ఉక్కుపాదం : సీపీ శ్వేత

సిద్దిపేట రూరల్, జూన్ 8, ప్రభాతవార్త : జిల్లాలో ఫర్టిలైజర్స్ షాప్స్ యజమానులు కల్తీ విత్తనాలు అమ్మరాదని..వ్యవసాయ అధికారులు సూచించిన నాణ్యమైన విత్తనాలు, మందులను మాత్రమే రైతులకు విక్రయించాలని లేనిచో దుకాణం యజమానులపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని సీపీ ఎన్.శ్వేత హెచ్చరించారు. సీపీ శ్వేత అదేశాల మేరకు జిల్లాలో గురువారం టాస్క్‌ఫోర్స్ టీం ప్రాసెసింగ్ యూనిట్స్ ఫర్టిలైజర్ షాప్‌లను తనిఖీ చేశారు.కొడకండ్ల గ్రామంలోని శహన సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్‌లో 1600 విత్తనాల సంచులు ఎటువంటి లేబుల్ కానీ మ్యానుఫ్యాక్చర్ డేట్ గానీ ఎక్స్పైర్ డేట్ గానీ లేకుండా ఉన్న బ్యాగులు తనిఖీలో లభించాయని అమె తెలిపారు. సంచులను గజ్వేల్ వ్యవసాయ అధికారికి అప ్పగించగా స్టాఫ్ సేల్ నోటీసు ఇచ్చి వాటిలో కొన్ని శా ంపిల్స్‌ని లాబ్స్‌కు పంపించినట్లు తెలిపారు. ల్యాబ్ రిపోర్టును బట్టి కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు.హుస్నాబాద్ పోలీసులు తమ పరిధిలో తనిఖీలు చేయగా శ్రీ రామ్ ఫర్టిలైజర్స్ షాప్‌లో నిషేధంలో ఉన్న ఫర్టిలైజర్స్‌ను గుర్తించి వ్యవసాయ అధికారులకు అప్పగించగా షాపు యజమానికి నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. గజ్వేల్ పోలీసులు ఫర్టిలైజర్ షాప్‌లో తనిఖీ చేయగా శివ బాలాజీ ట్రేడర్స్‌లో మూడు విత్తనాల ప్యాకెట్స్, 5రెడ్ గ్రామ్ ప్యాకెట్స్‌ను గుర్తించి వాటిని వ్యవసాయ అధికారులకు అందజేయగా 6-ఈసీ యాక్టు ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

చేపలను ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణ

కలెక్టర్ రాజర్షిషా

మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న కలెక్టర్

మెదక్ అర్బన్, జూన్8 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించకముందు చేపలను ఇతర రాష్ట్రాలు, దేశాల నుండి దిగుమంతి చేసుకునే వారమని, కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ సమీకృత మత్స్య అభివృద్ధి పథకం కింద వంద శాతం సబ్సిడీ ఇవ్వడం వల్ల చేపల ఉత్పత్తి గణనీయంగా పెరిగిందని, నేడు చేపలను ఎగుమతి చేసే స్థాయికి మన రాష్ట్రం ఎదిగిందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మెదక్ కలెక్టరేట్ ఆవరణలో మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌ను అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, రమేష్‌లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 469 గ్రామ పంచాయతీలు, 4 మున్సిపాలిటీల్లో నేడు ఊరూరా చెరువుల పండుగను ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువులను బాగు చేసుకోగా, కాళేశ్వరం జలాలతో వాటిని నింపుకోవడం వల్ల రాష్ట్రంలో చేపల పెంపకానికి అవకాశాలులు పెరిగాయన్నారు. ప్రభుత్వం ఉచితంగా చేప విత్తనం సరఫరా చేయడం వల్ల మత్స్య సహకార సంఘాలు పెద్ద ఎత్తున చేపల పెంపకం చేపట్టారని, తద్వారా మత్స్య సంపద కూడా పెరిగిందని, ఆర్థికంగా బలోపేతమవుతు న్నారని అన్నారు. ప్రభుత్వ దేశాల మేరకు ఒత్త మత్స్య సహకార సంఘాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో గతంలో 206 సంఘాలు ఉండగా ఇప్పుడు 273 సంఘాలు ఏర్పడి 17,500 మంది సభ్యులుగా ఉన్నారన్నారు. సమీకృత మత్స్య పథకం క్రింద మతస్య సహకార సంఘాలకు వలలు, ఆటోలు, టూ వీలర్లు వంటి ఉపకరణాలను అందించామన్నారు. రాష్ట్ర పశు సంవర్ధక, పాడి, మత్స్య పరిశ్రమ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు కోంటూర్ చెరువు వద్ద పైంటిఫిక్ ఫిష్ మార్కెట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దానికి సంబంధించిన ప్రతిపాదనలు కూడా పంపుతామని కలెక్టర్ అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన భరత నాట్యం కార్యక్రమాన్ని తిలకించారు. ఈ సందర్భంగా మత్స్య, పాడి పరిశ్రమ, పశు సంవర్ధక శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను అదనపు కలెక్టర్లతో కలిసి పరిశీలించారు. అంతకుముందు డిజిటల్ స్క్రీన్‌పై ముత్స్య ప్రగతిపై రూపొందించిన డాక్యుమెంటరీని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మత్స్య శ్ఖాఖ సహాయ సంచాలకులు రజిని, పాడి పరిశ్రమల అధికారి శ్రీనివాస్, పశు సంవర్ధక శాఖాధికారి విజయశేఖర్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా మత్స్య శాఖ సహకార సంఘం డైరెక్టర్ రాజయ్య, డీఎస్‌వో విజయలక్ష్మీ, మత్స్య సహకార సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

చెరువుల కబ్జాలను అరికట్టలేని ప్రభుత్వం చెరువుల పండుగను చేసుకోవడం సిగ్గుచేటు

టీపీసీసీ నాయకులు వై.నరోత్తం

జహీరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త: జహీరాబాద్ నియోజకవర్గంలో సాగునీటి చెరువులు చాలా ఉన్న ఏ ఒక్క చెరువు కూడా సాగునీరు అందివ్వడం లేదని, సాగునీటి చెరువులు మాత్రం కబ్జాలకు గురి అవుతున్నాయని టీపీసీసీ నాయకులు వై.నరోత్తం ఆరోపించారు. ఉ.అనేకుంట, ఊట చెరువు, కోహీర్ మండలం పర్శపల్లి తైదుల చెరువు, జహీరాబాద్ మున్సిపాలిటీలోని దోబి వాగు, ఇలాంటి చెరువులన్ని అక్రమంగా కబ్జాకు గురి అవుతున్నాయన్నారు. ఈ కబ్జాలపై అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ప్రభుత్వం, అధికారులు కలిసే చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం గురువారం చెరువుల పండుగ అని చెప్పి చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. సాగునీరు ఇవ్వలేనందుకా పండగ, చెరువులు కబ్జాకు గురి అవుతున్నందుకా ఈ పండుగలు చేసుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న చెరువుల అక్రమ కబ్జాలను అరికట్టి చెరువుల కింద ఉన్న రైతులకు సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పి.నాగిశెట్టి, మండల కోఆప్షన్ సభ్యులు మైనోద్దీన్, మహ్మద్ యూసుఫ్, సుధాకర్, నబీసాబ్ తదితరులున్నారు.

పంట కాలాన్ని నెల ముందుకు తెద్దాం

ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : వానాకాలం, యాసంగి పంట కోసే సమయంలో అకాల వర్షం, వడగళ్ల వాన వలన రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఈ క్రమంలో వరి పంట సాగు కాలాన్ని ఒక నెల ముందు తీసుకవస్తే అకాల వర్షం, వడగండ్ల వానలతో నష్టం జరగకుండా ఉంటుందని రాష్ట్ర అర్థిక, అరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. వానకాలం వరిపంట పై నంగునూర్, చిన్నకోడూరు మండలాలోని 20 వేల మంది రైతులు, జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్, వ్యవసాయ, ఉద్యానవనశాఖ అధికారులతో ఆయన టెలికాన్ఫరెన్స్‌లో గురువారం మాట్లాడారు. మృగశిరలోనే రైతులు వరి నారు పోసుకుంటే వానాకాలం పంట ఒక నెల ముందుకు జరిపితే యాసంగి పంట నెల ముందుకు జరుగుతుందన్నారు. జూలై 15లోపు వరి నాట్లు వేసుకుంటే అక్టోబర్ నెల చివరిలో వరి కోతలు పూర్తి అవుతాయన్నారు. దీంతో రైతులు వడగండ్ల వర్షాలు, అకాల వానల బారిన పడకుండా ఉంటారని తెలిపారు. నల్గొండ, నిజామాబాద్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో పంట కాలాన్ని ముందుకు సాగిస్తున్న రైతులు అవలంభిస్తున్న తీరుతెన్నులను రైతులకు వివరించారు. వెద సాగు చేయడం ద్వారా వరి పంట సాగును 15 రోజుల ముందుకు తీసుకుపోవచ్చునని కూలీల కొరతను తగ్గించుకోవచ్చని తెలిపారు. రైతులు వరి పంట కోసిన తర్వాత(కొయ్యగలను) అవశేషాలను తగల బెట్టడం వలన పర్యావరణ కాలుష్యంతో పాటు భూమిలో భూసారాన్ని పెంచి పంటకు లాభం చేకూర్చే వాన పాములు చనిపోయే అవకాశాలు ఉంటాయని.. వరి అవశేషాలను కాల్చడం వలన భూమికి లబ్ది చేకూర్చే సేంద్రీయ కర్బణం తగ్గే అవకాశం ఉందన్నారు. కాల్చ కుండా భూమిలోనే కలియదున్నాలని పిలుపునిచ్చారు. భూసారాన్ని పెంచే పచ్చిరొట్టె పైరులైన జనుము, జీలుగ ప్రభుత్వం 65 శాతం సబ్సిడీపై అగ్రో రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అయిల్‌ఫామ్ పంటను సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలన్నారు. అయిల్‌ఫామ్ పంట సాగు రైతులకు వరంలాంటిందన్నారు. నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి యేటా పంట మార్చిడి చేస్తే నాణ్యమైన ఉత్పత్తులు వచ్చి దిగుబడులు రెట్టింపయ్యే వీలుంటుందన్నారు. రైతులు అరుతడి పంటలను పండించాలన్నారు.

ఘనంగా చెరువుల పండుగ సంబరాలు

పండగ సంబరాల్లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, అడిషనల్ కలెక్టర్ ప్రతిమాసింగ్

నర్సాపూర్, జూన్ 8, ప్రభాతవార్త: తెలంగాణ ఆవతరణ దినోత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో బాగంగ గురువారం నర్సాపూర్ రాయరావు చెరువు వద్ద ఊరూర చెరువుల పండగ కార్యక్రమాన్నిఅంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నర్సాపూర్ మున్సిఫల్‌కార్యాలయలం వద్ద బతుకమ్మ , బోనాలు, మత్యకారుల చేపల వలలను అందంగా అలంకరించగా బతుకమ్మ లను ఎత్తుకొని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి,మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి, జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమాసింగ్ లు బతుకమ్మల ర్యాలీని ప్రారంబించారు. ఈర్యాలీ నర్సాపూర్ మున్సిఫల్ కార్యాలయం వద్ద ప్రారంభంకాగా పోలీస్ స్టేషన్ రోడ్డు మీదుగా నర్సాపూర్ రాయరావు చెరవు వద్దకు సాగింది.ఈ ర్యాలీలో మున్సిఫల్ కమీషనర్ తో పాటు బతుకమ్మ లను ఎత్తుకున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి,మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డిజిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమాసింగ్ లు తదితర నాయకులు పాల్గొన్నారు. అనంతరం రాయరావు చెరువు వద్ద గల కట్ట మైసమ

అమ్మోరితల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలి

-మైసమ్మ గుడికి రూ.1లక్ష విరాళమిచ్చిన మాజీ ఎమ్మెల్యే

కోటమైసమ్మ దేవత విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్ని రూ.1లక్ష విరాళం ఇస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి

నందిగామ జూన్8,ప్రభాతవార్త :

మాహిమాన్వితమైన కోట మైసమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అమ్మోరు తల్లిని వేడుకున్నారు.గురువారం నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో కొత్తగా పునఃప్రతిష్టించిన కోటమైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పూజల్లో పాల్గొన్నారు.వేడుకల్లో భాగంగా మైసమ్మతల్లి దేవాలయానికి రూ.1లక్ష ఆలయ కమిటీ పెద్దలకు అందజేశారు.ప్రజలందరిని,సంపూర్ణ ఆరోగ్యంతో సుఖ సంతోషాలతో ఉండే ఆశీర్వదించడమని వేడుకున్నారు.వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ నాయకులు జెట్టావత్ లక్ష్మణ్ నాయక్ ఉన్నారు.

కోట మైసమ్మ విగ్రహా ప్రతిష్టాత్సవంలో వీర్లపల్లి శంకర్

రంగాపూర్ గ్రామంలో జరిగిన కోట మైసమ్మ దేవత విగ్రహా ప్రతిష్ఠ వేడుకల్లో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ పాల్గొన్ని పూజలు చేశారు. అమ్మవారి దీవెనలతో ప్రజలందరికి మంచి జరిగేలా ఆశీర్వదించమని వేడుకున్నారు.ఈ వేడుకల్లో జ్ఞానేశ్వర్ ,నవాబ్ పేట రవిందర్ గౌడ్, నందిగామ సింగిల్ విండో వైస్ చైర్మన్ జంగ రజనీకాంత్,చాకలి నర్సింహ్మ,మెక్కొండ రామస్వామిగౌడ్,ఎస్టీసేల్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీను నాయక్,మల్లేష్ గౌడ్,బుచ్చయ్య,తదితరులు పాల్గొన్నారు.

దేవాలయానికి శంకుస్థాపన చేసిన జడ్పీటిసి

నార్లకుంట తండాలో హనుమాన్ దేవాలయానికి ఎంపిటిసి లచ్చిరామ్ నాయక్, సర్పంచ్ పూజదేవతో కలసి శంకుస్థాపన చేసిన జడ్పీటిసి దశరథ్‌నాయక్

కడ్తాల్,జూన్ 8 ప్రభాతవార్త :

కడ్తాల్ మండల పరిధిలోని నార్లకుంట తండాలో హనుమాన్ దేవాలయానికి స్థానిక సర్పంచ్ పూజాదేవతో కలిసి గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటి జిల్లా సభ్యులు కడ్తాల్ జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా జడ్పీటిసి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేవుళ్లపైన ఆధ్యాత్మిక చింతన ఉండాలని సూచించారు. దేవుడున్నాడని నమ్మిన వారికి దేవుడు తప్పకుండా న్యాయం చేస్తాడని సూచించారు. కార్యక్రమంలో ఎంపిటిసి లచ్చిరాం, సర్పంచ్ రాములునాయక్, ఉపసర్పంచ్ రాములు నాయక్, వార్డు సభ్యులు రామచందర్, సరోజ లీల, నాయకులు హున్య నాయక్, సక్రు చరిత, రఘువీర్‌నాయక్,కీర్యనాయక్, రాములునాయక్, హరికిషన్ నాయక్, పాండు, రమేష్‌కుమార్, హీరాసింగ్, నిరంజన్, భాస్కర్,రవి,గోపాల్, శ్రీను, సౌమ్య, రమేష్, శ్రీను, రవిందర్, రవి, శంకర్, రాములు,లచ్చిరామ్, శ్రీను, పాండు, నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

9న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సన్నాహక సభ

శంకర్‌పల్లి, జూన్ 8 ప్రభాతవార్త:

మిషన్ 50 రోజుల కార్యక్రమంలో భాగంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై జూలై నెలలో లక్ష మందితో జరిగే జాతీయ మహాసభను ఉద్దేశించి ఈ నెల 9న శంషాబాద్‌లోని తొండుపల్లిలో కుంట యాదవరెడ్డి ఫంక్షన్ హాల్లో సాయంత్రం నాలుగు గంటలకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సన్నాహక సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ శంకరపల్లి మండలం ఇన్‌చార్జి కాడిగల్ల ప్రవీణ్‌కుమార్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్ సాధనకు అలుపెరుగని పోరాటం చేస్తు, దళిత అభివృద్ధికి పాటుపడుతున్న నిజమైన ప్రజానాయకుడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సంబురాలు ఎందుకు జరుపుకుంటున్నారు?

జిల్లెడు చౌదరిగూడ, జూన్ 08,(ప్రభాతవార్త):

జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలలో సంబురాలు ఎందుకు జరుపుకుంటున్నారని బీజెపి మండల అధ్యక్షుడు బోయ కుర్మయ్య అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు చెరువుల పండుగ జరుపుకోవడం ఎంతవరకు సమంజసమన్నారు. మండలంలోని లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు పనులు ప్రారంబించకుండ, ఒక్క చెరువులో నీరు నిలిచే పనులు చేపట్టకుండ చెరువుల పండుగ చేసుకోవడమేంటని అన్నారు. బీఆర్ఎస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే రైతులకు, ప్రజలకు మేలు చేసి పండుగలు జరుపుకోవాలని డిమాండ్ చేశారు.

రుణాలు తీసుకున్న సంఘాలతో అధికారుల బృందం ముఖాముఖి

మొయినాబాద్, జూన్ 8 ప్రభాతవార్త:

మొయినాబాద్ మండలం కనకమామిడి గ్రామంలోని పలు సంఘాల సభ్యులతో అధికార బృందం గురువారం ముఖాముఖి నిర్వహించారు. రుణాలు తీసుకుని చేస్తున్న వ్యాపారం, అది ఎలా జరుగుతున్నదీ, వ్యాపార టర్నోవర్ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం నుంచి బ్యాంకు అధికారులు, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి, డిప్యూటీ కమిషనర్‌లతో కూడిన బృందం కనకమామిడి గ్రామంలో పర్యటించింది. అరుంధతి సంఘం సభ్యులైన అరుణతో మాట్లాడగా ఆమె నడుపుతున్న మొబైల్ క్యాంటీన్‌ను సందర్శించారు. ఫ్యాన్సీ స్టోర్ నడుపుతున్న లావణ్య, ఫ్లోర్ మిల్ నడుపుతున్న వాణితో మాట్లాడారు. నెలకు రూ.20 వేల ఖర్చులు పోను లాభాలు ఆర్జిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి గురించి గ్రామ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి వివరించారు. గ్రామంలో సభ్యులు ఆర్థికంగా ఎదగడం చాలా బాగుందని అధికారుల బృందం ప్రశంసించింది. మండల సమాఖ్య కార్యాలయంలో సభ్యుల పనితీరు, కమిటీ చేస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. లాభాలతో నడుస్తున్న విధానం బాగుందని, పుస్తక నిర్వహణ, మీటింగ్ పద్ధతి చాలా బాగుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, డిపిఎం స్వర్ణలత, బ్రాంచ్ మేనేజర్, ఎపిఎం రవీందర్, సిసి జంగయ్య, అధ్యక్షురాలు మనిల, భార్గవి, అశ్విని, వాణి, రేణుక, నస్రీన్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మొయినాబాద్ మండలం కనకమామిడి గ్రామ మహిళా పరస్పర సహాయ సహకార పొదుపు సంఘాన్ని సందర్శించిన అధికారుల బృందం

ఊరూరా చెరువుల పండుగ

బోనాలతో ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు, ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు

ఎదిరలో చెరువు పండుగ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

చెరువుల పండుగలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

యాచారం మండలంలో...

యాచారం, జూన్ 8 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర పాలనలో 70 ఏళ్ల నాటి అభివృద్ధి కేవలం పదేళ్లలో జరిగిందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నీటిపారుదల శాఖ ప్రగతి నివేదిక కార్యక్రమం ఊరూరా చెరువుల పండుగలో భాగంగా మండల పరిధిలోని చింతపట్ల లక్ష్మణ చెరువు, నందివనపర్తిలోని కాముని చెరువు, మల్కీజ్‌గూడ మగ్దుఅలీ చెరువు, మేడిపల్లి తదితర గ్రామాల్లో ఉన్న చెరువు కట్టలపై అమ్మవారికి నైవేద్యం, బోనాల పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ద కాలంలో పౌరులకు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రాథమిక అవసరాలన్నీ సమకూర్చారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ యాగాలతో రాష్ట్రం సుభిక్షంగా సమర్ధవంతంగా వర్షాలు కురిసి నేడు అభివృద్ధి పథంలో తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొప్పు సుకన్య భాష, జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, తహసీల్దార్ సుచరిత, ఎంపీడీవో విజయలక్ష్మి, సర్పంచ్ లిక్కి సరిత పాండురంగారెడ్డి, ఎంపీటీసీ, వార్డు సభ్యులు, ఇరిగేషన్ అధికారులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి మల్లేష్, వివిధ శాఖల అధికారులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు సింగారం వెంకటయ్య, తక్కలపల్లి తండా సర్పంయ్ జగదీష్, కాజు మహమ్మద్, బొల్లంపల్లి వెంకటేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లెడు చౌదరిగూడ మండలంలో

జిల్లెడు చౌదరిగూడ, జూన్ 08,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా చెరువుల పండగ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఎదిర, పెద్ద ఎల్కిచర్ల, జిల్లెడు గ్రామాల్లో గల చెరువుల వద్ద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాల్లోని మహిళలు బోనాలతో ఊరెగింపు నిర్వహించి చెరువుల వద్దకు చేరుకుని పూజలు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోని వచ్చిన తరువాత మిషన్ కాకతీయ పథకం ద్వార చెరువులను ఎంతో అభివృద్ధి పరిచినట్లు పలువురు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు విజయ్‌కుమార్, ఎంపిడిఓ మహేష్‌బాబు, ఏపిఎం రామస్వామి, జడ్పిటీసీ బంగారు స్వరూప రాములు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హఫీజ్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

తలకొండపల్లి మండలంలో..

తలకొండపల్లి జూన్8,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల వెల్జాల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చెరువుల పండుగ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.గ్రామంలో మత్స్యకారులతో కలిసి ర్యాలీ నిర్వహించి గ్రామ బోడ్రాయి వార్షికోత్సవ సందర్భంగా పూజలు నిర్వహించి అనంతరం ర్యాలీతో సహదేవి సముద్రం చెరువు కట్ట మైసమ్మ దగ్గర అమ్మవారికి నైవేద్యం పెట్టి బోజనాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ,ఎంపిడిఓ శ్రీకాంత్,ఇరిగేషన్ ఎఈ రమేష్ నాయక్,ఎంపివో రఘు, కార్యదర్శి శరత్,ఎఈఓ శిరిష ,ఆర్ఎన్‌బి ఎఈ రవితేజ అధికారులు హాజరైయ్యారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ...తెలంగాణ ఏర్పాడిన తర్వాత అభివృద్ధిలో దూసుకుపోతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాదయపల్లి సర్పంచ్ రామస్వామి,వార్డు సభ్యులు షీషర్ సొసైటి ఉపాధ్యక్షుడు వెంకటయ్య,సెక్రటరీ గోపాల్,కారొబార్ రవి,చంద్రకల ,రాజు గుప్తా,విజయ్ కుమార్,గ్రామపంచాయతీ సిబ్బంది,వెల్జాల్ మాదయిపల్లి ,చౌదర్‌పల్లి చుట్టపక్కల ,నాయకులు,మహిళలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

షాద్‌నగర్‌లో...

షాద్‌నగర్, జూన్ 8, (ప్రభాతవార్త) : తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడంతో మన ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో విప్లవాత్మక పథకాలు తీసుకొచ్చి పల్లెల రూపురేఖలనే మార్చేశారని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కొనియాడారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చెరువుల పండగను పురస్కరించుకొని ఫరూఖ్‌నగర్ మండలం చౌలపల్లి గ్రామంలోని చెరువు వద్ద ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఆడపడుచులు చెరువుల వరకు బోనాలతో, బతుకమ్మలతో తరలి వెళ్లారు. అనంతరం చెరువు వద్ద బతుకమ్మలు ఆడి చెరువులో నిమర్జనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ హాజరై మహిళలతో కలిసి బతుకమ్మలను చెరువులో వదిలారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా చెరువుల పునరుద్ధరణ చేసింది ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం. రాష్ట్రం ఏర్పాటు తరువాత చెరువుల పునరుద్ధరణ, ఆయకట్టు స్థిరీకరణ, చెక్ డ్యాంల నిర్మాణంతో పాటు చెరువులను ఎప్పుడూ నిండు కుండల ఉండేలా పూడిక తీయడంతో రైతులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్ సమన్యాయం చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఫరూఖ్‌నగర్ ఎంపీపీ ఖాజాఇద్రీస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థులతో కలిసి చెరువు వద్దకు చెరుకుంటున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, తదితరులు.

పండుగలు,సంబురాలు పేరుతో ప్రజలను ఏమారుస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

-కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు చేవెళ్ల స్వామి

షాబాద్, జూన్ 8, ప్రభాతవార్త :

పండుగలు, సంబరాల పేరుతో ప్రజలను బీఆర్ఎస్ ప్రభుత్వం మభ్యపెడుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేవెళ్ల స్వామి విమర్శించారు. గురువారం షాబాద్ మండల పరిధిలోని చందన్‌వెళ్లి పెద్ద చెరువు వద్ద ప్రభుత్వం నిర్వహిస్తున్న చెరువుల పండుగ కార్యక్రమానికి ఎమ్మెల్యే, అధికారులు వస్తుండడంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రజల అవసరాలకు కనుగుణంగా పలితాలను ఇచ్చే పనులు చేపట్టాలి కానీ కమిషన్లకు, కుంభకోణాలకు పాల్పడే పనులు చేసి పండుగలు, సంబరాలు జరుపుకోవడం ఏంటని అన్నారు. ఈపండుగలు, సంబరాలు బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, కమిషన్‌దారులకు, కాంట్రాక్టర్లకు మాత్రమేనని సామాన్య ప్రజలకు, రైతులకు కావని అన్నారు. సీతారాంపూర్, పోతుగల్, చందన్‌వెళ్లి గ్రామాల మీదుగా పెద్ద చెరువు కట్టపైకి రహదారిని అనుసంధానం చేసి పర్యాటక కేంద్రంగా మార్చాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు గడీల కిష్టయ్య, చిప్పలపల్లి గోపాల్, రాంచెందర్, వడ్డే మహేందర్, శ్రీనివాస్, నరేష్, అప్పలి కిష్టయ్య, మల్లేష్, సత్తయ్య, వెంకటయ్య, అంజయ్య, కుమార్, హన్మంత్, జంగయ్య, వెంకటయ్య, సుధాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

చందన్‌వెళ్లి పెద్ద చెరువు వద్ద నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

చెర్వు పాటుకాల్వ పనుల్లో అధికారుల నిర్లక్ష్యం తగదు

-మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్

కొడంగల్,జూన్ 8ప్రభాతవార్త

కొడంగల్ పెద్ద చచెర్వు పాటుకాల్వ మరమ్మత్తు పనుల్లో ఇరిగేషన్ శాఖ అధికారుల నిర్లక్ష్యం తగదని మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్ అన్నారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతు గత సంవత్సరం వానాకాలంలో పెద్ద చెర్వుకు వెళ్ళే పాటుకాల్వలో మురికి తుమ్మ చెట్లు పెరగడంతో పాటుకాల్వకు గండి పడిందన్నారు.అదే సమయంలో కురిసిన భారీ వర్షానికి వరదనీరు ఉధృతి కారణంగా పాటుకాల్వకు గండిపడడంతో పట్టణంలోని మూడో వార్డులోని బాలాజీనగర్ ,మెచ్చగేరి,కుమ్మరివాడల్లోని ఇళ్ళలోని వరదనీరు ప్రవాహంతో నీటిలో ఇళ్ళు మునిగిపోయాయని తెలిపారు.అదే సమయంలో వరద ముంపు ప్రాంతంలో పర్యటించిన ఇరిగేషన్ శాఖ డీఈ కిరణ్ వర్షాకాలం అనంతరం పాటుకాల్వ మరమ్మత్తు పనులు చేపిస్తానని హామీ ఇచ్చి నేటి వరకు ఎలాంటి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోక పోవడం విడ్డూరంగా ఉందన్నారు.ఇదే విషయమై డీఈ దృష్టికి తీసుకువెళ్ళగా పాటుకాల్వ మరమ్మత్తు పనులు తమ పరిధిలోకి రాదని ఎకడైన ఫిర్యాదు చేసుకోండంటూ దాటవేసే ధోరణిలో మాట్లాడుతున్నాడని పేర్కొన్నారు.జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రస్తుత వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని పెద్దచెర్వు పాటుకాలు మరమమ్మత్తు పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అవుశాపూర్‌లో ఘనంగా చెరువుల పండుగ

తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా అవుశాపూర్ రాం చెరువు వద్ద పండుగ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు.

ఘట్‌కేసర్ రూరల్, జూన్ 8, ప్రభాతవార్త:

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని అవుశాపూర్‌లో గురువారం చెరువుల పండుగ కార్యక్రమం జరిగింది. బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన చెరువుల పండుగ కార్యక్రమంలో గ్రామంలోని రాం చెరువు వద్ద జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, జిల్లా రైతు బంధు సభ్యుడు డొంకెని బిక్షపతి గౌడ్, గ్రామ ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్, వార్డు సభ్యుడు బొడిగే శ్రీనివాస్ గౌడ్, కే. వీరేశం తదితరులు పాల్గొన్నారు.

కుల వృత్తుల అభివృద్ధికి ఆర్థిక సహాయం

బషీరాబాద్,జూన్ 08,ప్రభాతవార్త:

వెనుకబడిన వర్గాల కుల వృత్తులకు,చేతి వృత్తుల వారికి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందింస్తుందని బషీరాబాద్ ఎంపిడివొ రమేష్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కుల వృత్తులు చేస్తున్న వారు మాత్రమే అర్హులని అన్నారు.ఈ పథకంలో 2018-2019 సంవత్సరంలో 50వేలు పొందిన వారు అనర్హులని తెలిపారు.అర్హత కలిగిన దరఖాస్తుదారులు ఈనెల 20వ తేదీ లోపు మీసేవ కేంద్రాల్లో లేదా అన్‌లైన్ సెంటర్లలో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.

కిక్కరిసిన చేపల మార్కెట్

ఆమనగల్లు, జూన్06, ప్రభాతవార్త: ఆమనగల్లు పట్టణంలో గురువారం చేపల మార్కెట్ కొనుగోలుదారులతో క్రిక్కరిసిపోయింది. మృగశిర కార్తే సంధర్భంగా ప్రజలు చేపల కొనుగోలుకు ప్రత్యేక ప్రాధాన్యతనివ్వడంతో ఎన్నడూ లేని విధంగా మార్కెట్ జనంతో కిటకిటలాడింది. మృగశిర కార్తే పురష్కరించుకుని అమ్మకందారులు రకరకాల చేపలను తీసుకువచ్చి విక్రయించారు. సాయంత్రం చేపల మార్కెట్ మరింత రద్దీగా దర్శనం ఇచ్చింది. జనం ఎగబడడంతో చేపల మార్కెట్ సమీపంలోని మాడ్గుల రోడ్డుపై రాకపోకలకు విఘాతం ఏర్పడింది.

క్రీడలతో స్నేహసంబంధాలు బలపడతాయి

-ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి

క్రికెట్ ఆడుతున్న పి.మహేందర్‌రెడ్డి

పెద్దేముల్, జూన్ 8, ప్రభాతవార్త:

క్రీడలతో స్నేహ సంబంధాలు బలపడుతాయని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. పెద్దేముల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహిస్తున్న పట్నం క్రికెట్ టోర్నమెంటును గురువారం ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధారుఢ్యాన్ని కలిగిస్తాయని అన్నారు. గ్రామీణ క్రీడాకారులలో దాగియున నైపుణ్యం వెలికితీసేందుకు పట్నం క్రికెట్ టోర్నమెంటు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఏ చైర్మెన్ పి.నారాయన్‌రెడ్డి, పీఏసిఎస్ చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి,రాష్ట్ర సీనియర్ నాయకులు కరణం పురుషోత్తంరావు, మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు పి.బలవంతురెడ్డి,మండల బిఆర్ఎస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు డివై నర్సిములు, మంబాపూర్ యంపిటిసి వై.శ్రీనివాస్,మాజీ సర్పంచ్‌లు ఇందూరు ప్రకాష్, కిషన్‌రావు, యువనాయకుడు రుద్రారం మహిపాల్‌రెడ్డి,కుమ్మరి విఠల్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సివిని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నేతలు

శంకర్‌పల్లి, జూన్ 8 ప్రభాతవార్త: నూతనంగా ఏర్పాటైన మోకిల పోలీస్ స్టేషన్‌లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన పి.నరేష్‌ను బిజెపి నేతలు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇన్‌స్పెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గం బిజెపి నాయకులు వర్రీ తులసీరామ్ విజయ్‌కుమార్, శంకర్‌పల్లి మండల బిజెపి అధ్యక్షుడు రాములు గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఎన్ఆర్ఐ రాజాచంద్ర, హరినాథ్ లింగం, సంజీవరెడ్డి, కృష్ణ తదితరులు ఇన్‌స్పెక్టర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

మోకిల పిఎస్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.నరేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నేతలు

ధర్మగిరిలో అన్నదానం

-భారీగా తరలివచ్చిన భక్తుల

శంషాబాద్ జూన్8,ప్రభాతవార్త :

శంషాబాద్ పట్టణంలోని శ్రీ ధర్మగిరి సాయిబాబా ఆలయంలో గురువారం జరిగిన సామూహిక అన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.సాయిబాబా ఆలయంలో దేవాలయ ఫౌండర్ చైర్మన్ ధరణి మాత,ఆలయ ధర్మకర్త శివసాయి దత్తు ఆధ్వర్యంలో ప్రతి గురువారం ఆదివారం అన్నదాన కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు.గురువారం మధ్యాహ్నం కాగడ హారతి అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.శంషాబాద్ ,మామిడిపల్లి ,జల్లపల్లి ,కాటేదాన్ సిఆర్పిఎఫ్ క్వార్టర్స్ తదితర ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో వచ్చిన భక్తులు భోజనాలు ఆరగించి అన్నదాతలను ఆశీర్వదించారు.అన్ని దానాలలోకి అన్నదానం ఎంతో గొప్పదని భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని సాయిబాబా అనుగ్రహం పొందాలని శివ సాయి దత్త సూచించారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన కౌన్సిలర్

శంషాబాద్ జూన్8,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అందత్వ నివారణ కోసం ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకాన్ని మున్సిపల్ కౌన్సిలర్ పొతుగంటి సునీత దయానంద్ గురువారం ప్రారంభించారు.వార్డులోని ప్రజలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోని కంటి సమస్యలను దూరం చేసుకోవాలని ఆమె సూచించారు.గ్రామీణ ప్రాంతాలు వెనుకబడిన ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు కంటి సంబంధమైన అనేక సమస్యలు ఉన్నప్పటికి వారు ఆసుపత్రులకు వెళ్లలేక ఇబ్బందులకు గురవుతున్నారని గుర్తించిన ప్రభుత్వం వారి వద్దకే వైద్యాధికారులను పంపించి కంటి చికిత్సలు చేయిస్తున్నదని తెలిపారు. ముఖ్యంగా పేద ప్రజలకు ఈ పథకం వరం లాంటిదని దీనిని అందరూ వినియోగించుకోని కంటి సమస్యలను శాశ్వతంగా దూరం చేసుకోవాలని సునీత దయానంద్ వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు,వైద్యాధికారి డాక్టర్ దివ్య డాక్టర్ సాయి బాబా,సాతంరాయి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

తక్కళ్లపల్లిలో నట్టల నివారణ మందు పంపిణీ

యాచారం, జూన్ 8 ప్రభాతవార్త

మండల పరిధిలోని తక్కళ్లపల్లి గ్రామంలో గురువారం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశువులకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కంబాలపల్లి సంతోష ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా సుమారు 100 పశువులకు పరీక్షలు నిర్వహించి నట్టల నివారణ మందులను పంపిణీ చేసినట్లు పశు వైద్యాధికారులు తెలిపారు. రైతులు, పశుపెంపకందారులు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియ

ఘనంగా ఆఫిస్లో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్

సదాశివపేట, జూన్ 8, ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో డిఆర్డిఏ కార్యాలయంలో నిర్వహించిన ఆఫిస్లో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఎంఆర్ ఫౌండేషన్ ఛైర్మన్, సంగారెడ్డి నియోజకవర్గ ప్రజల ఆశాజ్యోతి పులిమామిడి రాజ న్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం లో మత్స్యకారులను పట్టించుకున్న పాపానపోలేదని సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజులకు, గంగపుత్రు లకు అనేక నూతన మత్స్య సహకార సంఘాలు ఏర్పాటు చేయించి ఉచిత చేప పిల్లల పంపిణీ, మరియు చేపలను మార్కెట్లో అమ్మడానికి ప్రయాణ సౌకర్యం కోసం టివిఎస్, డిసిఎంలు, మత్స్యకారుల సొసై టీల కోసం సుమారు 518 కమ్యూనిటీలు నిర్మించారాన్నారు. ఇలా అనేక రకాలుగా వివిధ సంక్షేమ ఫలాలు మత్స్యకారుల కొరకు ప్రత్యేకంగా అందిస్తున్నారని తెలిపారు. మత్స్య సహకార సంఘాలలో నూతన సభ్యత్వల విషయంలో అధికారులు సహకరించాలని సం గారెడ్డి జిల్లా ఏడిని కోరారు. చనిపోయిన మత్స్యకారులకు ఇన్సూరెన్స్ల విషయం లో తొందరగా క్లెయిమ్ అయ్యేలా చూడాలని అలాగే 50 సంవత్స రాలు నిండిన ప్రతి ఒక్క మత్స్యకార్మికుడికి పింఛన్ కేటాహించే విధం గా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లాలలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాయణ, గుండు వెంకన్న, ఉమ్మడి మెదక్ జిల్లా మత్స్యపారిశ్రామిక సంఘం ఛైర్మన్ గున్నాల నర్సింలు, సిడిసి ఛైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, జడ్పీ టిసి కొండల్రెడ్డి, మాజీ సిడిసి వైస్ ఛైర్మన్ విజేందర్రెడ్డి, ముదిరాజ్ సంఘం నియోజ కవర్గ, మండల కన్వీనర్లు, సిఎంఆర్ యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్, ఏఎంసిని సందర్శించిన నాయకులు

ఏఎంసిలో ఉల్లిగడ్డలను పరిశీలిస్తున్న బిజెపి నాయకులు

సదాశివపేట, జూన్ 8, ప్రభాతవార్త: సంగారెడ్డి నియోజకవర్గంలోని సదాశివపేట మున్సిపాలిటీ గంజి, వ్యవసాయ మార్కెట్ కమిటీలను బిజెపి సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గురువా రం సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలన్నారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఓదెల మాణిక్రావు, సంగారెడ్డి కౌన్సిలర్ మందులు నాగరాజ్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.
ఫోటో రైటప్.. 8ఎస్డిసిపి 2: నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

సదాశివపేట, జూన్ 8, ప్రభాతవార్త: సంగారెడ్డి నియోజకవర్గంలోని కంది మండలం చినాపూర్ గ్రామానికి సంబంధించిన వెంకట్రామ్రెడ్డి కొడుకు వివాహం జీఎస్ఆర్ గార్డెన్లో, సంగారెడ్డి పట్టణ 13వ వార్డు కౌన్సిలర్ ప్రభుగౌడ్ కూతురు వివాహం గోకుల్ ఫంక్షన్ హాల్లో, జహీరాబాద్ నియోజకవర్గంలోని లింగంపల్లిలో వివాహ వేడుక,పాటు జహీరాబాద్ పట్టణ ముదిరాజ్ సంఘం నాయకుడి వివాహనికి, సంగారెడ్డిలోని జె.ఎస్.ఆర్. గార్డెన్లో మల్లారెడ్డి నర్సింహారెడ్డి కుమారుడి వివాహానికి, మల్లాపూర్ చౌరస్తాలో తహెర్ ఫంక్షన్ హాల్లో గొల్లగూడెంకు చెందిన కొల్కురి పాండు కుమార్తె వివాహానికి, సదాశివపేట మండలం ఆత్మకుర్ గ్రామంలో ఫంక్షన్హాల్లో కొరమని మల్లేశం కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వాదించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఎంఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ పులిమామిడి రాజన్న, ఆత్మకూరు నాగేష్ బీఆర్ఎస్ నాయకులు, పిఎంఆర్ యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేటలో జోరుగా చేపల అమ్మకం

చేపలు విక్రయించేందుకు మార్కెట్లో బారులు తీరిన ప్రజలు

సదాశివపేట, జూన్ 8, ప్రభాతవార్త: సదాశివపేట చేపల మార్కెట్ కొను గోలుదారులతో కిటకిటలాడింది. బుధవారం మృగశిర కార్తె సంద ర్భంగా పట్టణంలోని సిద్దాపూర్ గౌనిలో గల చేపల రవి, ఆర్.కె. దుకాణాలలో జనాలు చేపలు కొనడానికి పోటీ పడ్డారు. డిమాండ్ ఎక్కు వగా ఉండటం వల్ల చేపల వ్యాపారులు స్వల్పంగా ధరలు పెంచి అమ్మారు. ఒక్కోరకం చేపకు ఒక్కో ధర నిర్ణయించి అమ్మకాలు సాగిం చారు. రోహిణి కార్తెలో ఎండలతో అల్లాడిపోయిన జనం మృగశిర కార్తె రాకతో వాతావరణం చల్లబడుతుందని ఆశిస్తున్నారు. చల్లబడిన వాతా వరణంలో శరీరంలోని ఉష్ణోగ్రత తగ్గకుండా చేపలు తింటారు. మృగశిర కార్తె తొలిరోజే చేపలు తింటే ఒంట్లో వేడి పెరిగి ఏడాదంతా ఆరోగ్యంగా ఉంటారని నమ్మకం. మార్కెట్లో డిమాండ్ను గమనించిన వ్యాపారులు బొచ్చె, రవ్వట, వాలుగు, పరం రూ.150 నుండి రూ.160 వరకు ధరలు పెంచి అమ్మారు. కొర్రమీను రూ.400 నుంచి రూ.600 పెంచి అమ్మారు. డిమాండ్ను బట్టి స్వల్పంగా ధరలు పెంచినా మాంస ప్రియులు లెక్కచేయకుండా కొనడం కనిపించింది. మృగశిర కార్తె నాడు చేపలే కాకుండా బెల్లం, ఇంగువ కలిపి తింటారు. ఇలా తింటే ఉబ్బసం రాదని నమ్ముతారు.

మల్లన్న ఆలయ నిర్మాణానికి భూమిపూజ

పటాన్చెరువు, జూన్ 8, ప్రభాతవార్త: పటాన్చెరువు నియోజకవర్గంలో పరమత సహనాన్ని పెంపొందిస్తూ అన్ని ప్రార్థన, దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్రెడ్డి తెలిపారు. పటాన్చెరువు మండలం క్యాసారం గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం నిర్మాణ పనులకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో భక్తిభావం పెంపొందించేందుకు నూతన దేవాలయాలు నిర్మిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దశరథ్రెడ్డి, వెంకట్రెడ్డి, గ్రామ సర్పంచ్ పెంటయ్య, సీఐ వినాయకరెడ్డి, ఎంపిటిసి రామచందర్, బిఆర్ఎస్ నాయకులు రమేష్, ప్రభాకర్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్రెడ్డి

జేఏసీ ఆధ్వర్యంలో రామాయంపేట 48 గంటలు బంద్

నిరాహార దీక్షలు చేస్తున్న జేఏసీ నాయకులు,

**రామాయంపేట, జూన్ 8, ప్రభాతవార్త ఃఃః

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్‌లు పంపిణీ చేస్తున్న బివిఆర్‌ఐటి కళాశాల యాజమాన్యం

ఘనంగా బివిరాజు వర్ధంతి వేడుకలు

నర్సాపూర్, జూన్ 8, ప్రభాతవార్త: నర్సాపూర్ సమీపంలోని బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం శ్రీ విష్ణు విధ్యాసంస్థల పౌండర్ చైర్మన్ విధ్యాసంస్థల వ్యవస్థాపకుడు పద్మశ్రీ పద్మభూషణ్ డాక్టర్ బివిరాజు 21 వ వర్ధంతిని కళాశాల యాజమాన్యం ఘనంగా జరుపుకున్నారు. కళాశాలలోని బివిరాజు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతేగాక నర్సాపూర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో, డంగోరియా ఆసుపత్రిలోని రోగులకు ,వృద్ధులకు బ్రెడ్‌లు, పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలోనర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ మిర్జా, కళాశాల డైరక్టర్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్,కళాశాల ప్రిన్సిపాల్ సంజయ్ దూబె, హెచ్ఓడి రాయుడు, ఏఓ లు సురేశ్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద వధువుకు పుస్తెమెట్టెల అందజేత

రామాయంపేట, జూన్ 8, ప్రభాతవార్త : రామాయంపేట పట్టణానికి చెందిన నిరుపేద కుటుంభం ఎర్రోళ్ల నాగమణి వెంకటి దంపుతు కుమార్తె రేఖ వివాహానికి ప్రముఖ సంఘ సేవకుడు ఎర్ర అంజనేయులు పుస్తెమట్టెలు బహుకరించారు. అంతేకాకుండా పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గజవాడ నాగరాజు 5వేల రూపాయల నగదును అందించారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ దేమె యాదగిరి, రొయ్యల పోచయ్య, పుట్టి స్వామి, చిలుక స్వామి తదితరులు పాల్గొన్నారు.

కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో....

రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామంలో నిరుపేద కుటుంబమైన మాసాయిపేట యశోద నర్సింలు ప్రథమ పుత్రిక మౌనిక వివాహానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో పుస్తెమట్టెలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు బండారి కిషన్, ధర్మారం శ్రీనివాస్‌గౌడ్, షాదుల్, మాసాయిపేట మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన

గణపతి దేవాలయం ముందు ధ్వజస్తంభాన్ని ప్రతిష్టిస్తున్న దృశ్యం

చిన్నశంకరంపేట,జూన్ 8, ప్రభాతవార్త: చిన్నశంకరంపేట పట్టణంలోని పురాతన గణపతి దేవాలయం ముందు గురువారం వేద పండితులు ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు వైభవంగా నిర్వహించారు. ఆలయంలో విశిష్ట పూజలు నిర్వహించగా జడ్పీటీసీ సభ్యురాలు మాదవి, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, భారస పార్టీ మండలాధ్యక్షుడు రాజు, రైతు బంధు మండలాధ్యక్షుడు లక్ష్మారెడ్డి, భాజాపా పార్టీ మండలాధ్యక్షుడు పోగుల రాజు, సివిల్ ఇంజనీర్ జాల రవిందర్, బాబు, వివిధ గ్రామాల భక్తులు పాల్గోని స్వామి వారికి పెద్ద ఎత్తున పాల్గోని స్వామి వారికి మొక్కులను చెల్లించారు.

కరాటే బ్లాక్ బెల్ట్ పరీక్షల్లో మెదక్ విద్యార్థుల ప్రతిభ

కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులు

మెదక్ మున్సిపాలిటీ, జూన్8 ప్రభాతవార్త:
మెదక్ పట్టణంలోని గుల్షన్ క్లబ్‌లో గురువారం రెన్‌జూకీ షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా స్థాయి కరాటే బ్లాక్ బెల్ట్ పరీక్షలు నిర్వహించినట్లు కరాటే మాస్టర్ దినక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కరాటే బ్లాక్ బెల్ట్ పరీక్షలకు కరాటే మాస్టర్ నగేష్, అశోక్ మాస్టర్‌లు పర్యవేక్షకులుగా ఉన్నారని తెలిపారు. కరాటే బ్లాక్ బెల్ట్ పరీక్షల్లో మెదక్, కొల్చారం, ఘనపూర్, శంకరంపేటల నుండి 25 మంది విద్యార్థులు పాల్గొనగా మెదక్ పట్టణానికి చెందిన ఏడు గురు విద్యార్థులు బ్లాక్ బెల్ట్ సాధించినట్లు వారు తెలిపారు. బ్లాక్ బెల్ట్ బాలికల విభాగంలో ఐశ్వర్య, హదస్స, పియానా షిలోమ్, బ్లాక్ బెల్ట్ బాలుర విభాగంలో అఖిల్, అంకిత్, అక్షిత్, రిషిక్‌లు ఉత్తీర్ణత సాధించినట్లు వారు తెలిపారు. వీరు గత ఐదు సంవత్సరాల నుండి కరాటే మాస్టర్ నగేష్, దినకర్‌ల దగ్గర స్థానిక గుల్షన్ క్లబ్‌లో కరాటే అభ్యసించినట్లు తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు రెన్‌జూకీ షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా ఫౌండర్, డైరెక్టర్ నాగేష్ మాస్టర్ బ్లాక్ బెల్టులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వలన శారీరకంగా, మానసికంగా ధృడంగా ఉంటారని, ఈ రోజుల్లో మహిళలకు, ఆడపిల్లలకు కరాటే ఎంతో అవసరమని అన్నారు. ప్రతి స్కూల్‌లో కరాటేను ప్రవేశపెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసాగర్, మల్లేశం, గనేష్, జయిమీర్, నితన్య సిరి, మణికంఠ, అబ్ధుల్లా, సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ పోటీలకు అపూర్వ స్పందన

మొయినాబాద్, జూన్ 8 ప్రభాతవార్త:
తొలిసారి నిర్వహిస్తున్న టేబుల్ టెన్నిస్ నేషనల్ ర్యాంకింగ్ ఈవెంట్‌కు హైదరాబాద్ వేదిక అయ్యింది. నగర శివారులోని మొయినాబాద్ ఫైర్ పాక్స్ స్పోర్ట్స్ అండ్ రిసార్టులో జరుగుతు న్న ఈవెంట్లో దేశ వ్యాప్తంగా 28 రాష్ట్రాలకు చెందిన దాదాపు 1850 మంది క్రీడాకారులు పోటీపడుతున్నారు. ఈ నెల 4న ప్రారంభమైన ఈవెంట్ 9వ తేదీ వరకు జరుగుతాయి. ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారుల ప్రతిభ ఆధారంగా జాతీయ ర్యాంకుల నిర్ధారణ జరుగుతుంది. అండర్ 11 నుంచి సీనియర్స్ వరకు 12 విభాగాల్లో క్రీడాకారుల మధ్య పోటీ నిర్వహి స్తున్నారు. జాతీయ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పోటీలు విజయవంతంగా సాగుతున్నాయి. ఈ పోటీలు ముగిసిన తర్వాత దీనిలో పాల్గొన్న క్రీడాకారుల ప్రతిభ ఆధారంగా ర్యాంకింగ్‌లు ప్రకటిస్తామని నిర్వాహకులు తెలిపారు.

కొత్త జెర్సీని ఆవిష్కరించిన అడిడాస్, బీసీసీఐ

భారత క్రికెట్ జట్టు అధికారిక కిట్ స్పాన్సర్ అయిన అడిడాస్ ఆట మొత్తం మూడు ఫర్మాట్లకోసం కొత్త జాతీయ జట్టు జెర్సీని ఆవిష్కరించింది. ఈ సందర్భంగా అడిడాస్ ఇండియా జీఎం నీలేంద్రసింగ్ మాట్లాడుతూ బీసీసీఐ తమ భాగస్వామ్యం నథింగ్ ఇంపాజిబుల్ అనే తమ బలమైన నమ్మకానికి నిదర్శనమన్నారు. కొత్త భారత క్రికెట్ జట్టు జెర్సీని అందించడం తమకు గర్వకారణమన్నారు.

గంగామ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎంపీ కొత్తప్రభాకర్ రెడ్డి

చాట్లపల్లిలో చెరువుల పండుగ నిర్వహిస్తున్న దృశ్యం

నంగునూర్‌లో చెరువుల పండుగ నిర్వహిస్తున్న దృశ్యం

బోనాల ఊరేగింపు దృశ్యం

సీఎం కేసీఆర్ వచ్చాకే చెరువుల్లో జలకళ

ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

దుబ్బాక, జూన్ 8, ప్రభాతవార్త: సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాకే దుబ్బాక నియజకవర్గంలోని ప్రతి పల్లె చెరువులకు కాల్వల ద్వారా నీరు అందుతున్నాయని తద్వారా చెరువుల్లో జలకళ ఉట్టిపడుతుందని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని చిట్టాపూర్, పోతారం, కమ్మర్పల్లి, గ్రామాలలో పాటు అన్ని గ్రామాల్లో అలాగే దుబ్బాక పట్టణ పరిధిలో మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చెరువు పండగ, సాంస్కృతిక హేల, చెరువు కట్టలపై భోజనల కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. అంతకుముందు మహిళలు తెలంగాణ బోనాలు , బతుకమ్మలతో ఊరు వాడలో కోలహలంగా కార్యక్రమాలు జరిగాయి. తెలంగాణ వచ్చాకే ప్రతి గ్రామంలో చెరువులు కుంటలు నీటితో నిండుకుండలా తలపిస్తుంది అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, సర్పంచ్‌లు పర్స నర్సయ, పోతనక రాజయ్య, జనార్దన్ రెడ్డి, కళ్లకుయ్య పరుశురాములు, సౌందు బాల్ లక్ష్మి, దుంపటి లక్ష్మి, పెరుగు పద్మ, సోమర స్వప్న, షేర్ల రచన, కుమ్మరి కుమార్, గుండా శంకర్, కాస నాగభూషణం, దోందడి లక్ష్మి, ఎంటే లక్ష్మి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైస్ ఎంపీపీ ఆస్క రవి, పిఎస్‌సిఎస్ చైర్మ్‌న్ షేర్ల కైలాసం, మండలా బిఆర్ఎస్ అధ్యక్షుడు బానల శ్రీను, జిడిపల్లి రవి, మార్కెట్ డైరెక్టర్ బోడోల్లా దేవరాజు, ఎంపీటీసీ ఫోరం మండల ఆధ్యక్షుడు మంద చంద్రసాగర్, ఎంపిటిసి రాధమనోహర్‌రెడ్డి, చిర్ర లావణ్య, రమవరం మధవి, పూలబోయిన లక్ష్మి, సంఘం శోభ, రాం రెడ్డి, కనకయ్య, గ్రామ మహిళలు, ఆస వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

అలరించిన మత్స్యకారుల ఒలల ప్రదర్శన

జగదేవాపూర్/నంగునూర్, జూన్ 8, ప్రభాతవార్త : మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం ఊరూరా చెరువుల పండుగను చాట్లపల్లిలో సర్పంచ్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రాచర్ల నరేష్, బస్వాపూర్ గ్రామంలో సర్పంచ్ అలేటీ మమత, పాక్స్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి అధ్ వర్యంలో ఘనంగా నిర్వహించారు. చాట్టపల్లిలో గ్రామంలో ముదిరాజ్‌లు చేసిన మత్స్యకారుల వల అందరినీ ఆకర్షింప చేసింది. మహిళలు బోనాలు, బతుకమ్మలతో ఊరేగింపుగా చెరువుల వద్దకు వెళ్లి డిజె చప్పుళ్లతో నృత్యాలు చేస్తూ చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అలేటీ ఇంద్రసేనారెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నరేష్‌లు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మసూరి కావ్య దర్గయ్య, సయ్యద్ ఎక్బాల్, సయ్యద్ అజామ్, దేశారెడ్డి, కనకయ్య, బాలకృష్ణరెడ్డి,లింగం రాజు, సులేమాన్, అనంద్‌కుమార్, బారిగే నర్సింలు, కుల పెద్దలు చంద్రయ్య, శంకరయ్య, ఉప్పలయ్య, పోచయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి రవి, సిబ్బంది లక్ష్మణ్, సుదర్శన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నంగునూర్‌లో..

దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం మండల పరిధిలోని రాజగోపాల్‌పేట, ముండ్రాయి, పాలమాకుల, బద్దిపడగ, నర్మెట, నంగునూర్, గట్ల మల్యాల, ఖాతా తదితర గ్రామాల్లో చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రధాన వీధుల గుండా రైతులు, మహిళలు ఊరేగింపుగా చెరువు కట్టలపైకి వెళ్లి కట్టమైసమ్మకు మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ రాగుల సారయ్య, అయిల్‌ఫామ్ రాష్ట్ర ఫెడరేషన్ ఉపాధ్యక్షులు సోమిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కోల రమేష్‌గౌడ్, ఎల్లంకి మహిపాల్‌రెడ్డి, అయా గ్రామాల సర్పంచ్‌లు రాజేందర్, కమలాకర్‌రెడ్డి, కుమార్, మమతా జయపాల్‌రెడ్డి,అజిత్, ఎంపిటిసిలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేటలో..

పెద్దశంకరంపేట, జూన్8 ప్రభాతవార్త:
తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం సాయంత్రం పెద్దశంకరంపేటతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో చెరువుల దగ్గర బోనాలు, బతుకమ్మల కోలాటాల ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించారు. పెద్దశంకరంపేటలోని దుర్గా భవాని మందిరం నుండి బోనాలు నెత్తిన పెట్టుకొని భాజా భజంత్రీలతో ఊరేగింపుగా తిరుమలాపూర్ చెరువు వద్దకు వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించడంతో పాటు బతుకమ్మ ఆటలు, పాటలు ఆడి పాడారు. ఆయా చెరువుల వద్ద గ్రామస్థులందరికీ భోజన ఏర్పాట్లు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, పట్టణ సర్పంచి అలుగుల సత్యనారాయణ, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుంట్ల రాములు, వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, ఎంపీటీసీలు వీణ సుభాష్‌గౌడ్, దత్తు, దామోదర్, స్వప్న రాజేశ్వర్, ఎంపీడీవో రఫిక్ ఉన్నీసా, ఎంపీవో విఠల్‌రెడ్డి, ఆయా గ్రామాలలో సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వెల్దుర్తిలో..

వెల్దుర్తి, జూన్8 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా గురువారం ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్యకారులు జల పందిరి, మహిళలు బోనాలు, బతుకమ్మలతో గ్రామం నుండి చెరువు వద్దకు డప్పు చప్పుళ్ల నడుమ ఆట పాటలతో ఘనంగా ఊరేగింపు తరలి వెళ్లారు. అంనతరం మైసమ్మ ఆలయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దగ్గరలో ఉన్న దేవతల చెరువులో బతుకమ్మలను, జల పందిరిని నిమజ్జ నం చేశారు. ఉమ్మడి మండల వ్యాప్తంగా గ్రామా గ్రామాన సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, మత్స్యకారులు, గంగపుత్రులు, ప్రజలు చెరువుల వద్ద సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి, డీఎస్‌వో శ్రీనివాస్, ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, ఇరిగేషన్ ఏఈ కవిత, సర్పంచి భాగ్యమ్మ ఆంజనేయులు, ఉప సర్పంచి సత్యనారాయణ, ఈవో బలరాం రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అశోక్‌గౌడ్, శేఖాగౌడ్, మల్లేశం, శ్రీనివాస్‌రెడ్డి, చల్ల మహేష్, శ్రీనివాస్‌గౌడ్, శ్రావణ్, రమేష్ చందర్‌లతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, గంగపుత్రులు పాల్గొన్నారు.

రాయపోల్ మండల వ్యాప్తంగా...

రాయపోల్,జూన్8 ప్రభాతవార్త: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం రాయపోల్ మండల వ్యాప్తంగా చెరువుల పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ పంచాయితీలు, నీటి పారుదలశాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయితీ నుండి చెరువు వరకు డప్పు చప్పుళ్లతో,బోనాలు, బతుకమ్మలు తీసుకేళ్లారు.కార్యక్రమంలో బేగంపేట సర్పంచ్ మద్ద ప్రవీణ్, అంకిరెడ్డిపల్లి, వీరానగర్ గ్రామాల సర్పంచ్ వెంకటనర్సింహారెడ్డి, వడ్డేపల్లి సర్పంచ్ బచ్చు చంద్రశేఖర్, రాంసాగర్ సర్పంచ్ సంధ్య గణేష్, వీరారెడ్డిపల్లి సర్పంచ్ ఓగ్గు కొమురయ్యతో పాటు పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ సెక్రటరీలు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేటలో..

చిన్నశంకరంపేట,జూన్ 8, ప్రభాతవార్త: చిన్నశంకరంపేట పట్టణంతో పాటు, జంగ రాయి, గజగట్లపల్లి, మడూర్,శాలీపేట, ఖాజాపూర్, రుద్రారం, చందంపేట తదితర గ్రామాలలో గురువారం చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు.మహిళలు బోనాలు, బతుకమ్మలను ఎత్తుకొని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జంగరాయిలో జడ్పీటీసీ సభ్యురాలు మాదవి, సర్పంచి జ్యోతి బోనం ఎత్తుకున్నారు. గజగట్లపల్లిలో సర్పంచి మీనా, మత్స్య కార్మికులు చేపల వలను చెరువు కట్ట వద్దకు ఊరెగింపుగా తిసుకెళ్లారు. డప్పు చప్పుల్లతో ప్రతి గ్రామంలోని చెరువు కట్ట వద్ద పండుగ వాతావరణం నెలకోంది.

మత్స్యకారులు జల పందిరి, బోనాలతో చెరువు వద్దకు వెళ్తున్న దృశ్యం

వీరారెడ్డిపల్లిలో బోనాలు, బతుకమ్మలను తీసుకెళ్తున్న దృశ్యం

జంగరాయిలో బోనం ఎత్తుకున్న జడ్పీటీసీ సభ్యురాలు మాదవి

పండుగలా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

సత్ఫలితాలిస్తున్న సాగునీటి పథకాలు : సిఎస్ శాంతికుమారి

చెరువు పండుగ పూజలో పాల్గొన్న సిఎస్ శాంతికుమారి

సంగారెడ్డి బ్యూరో జూన్ 8,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన దశాబ్ది ఉత్సవాలు రాష్ట్రంలో వాడవాడలా పండుగలా జరుగుతున్నాయని రాష్ట్రప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి అన్నారు. గురువారం సంగారెడ్డి నియోజకవర్గంలోని కంది, చెమ్నాపూర్ చెరువుకట్టవద్ద నిర్వహించిన చెరువుల పండుగ కార్యక్రమంలో సిఎస్ శాంతికుమారి పాల్గొన్నారు. ఈసందర్భంగా అమే కట్టమైసమ్మదేవాలయంలో పూజలు నిర్వహించారు. చేరువువద్ద వేదపండితులచే నిర్వహించిన పూజలలో జిల్లా చైర్‌పర్సన్ మంజూశ్రీజైపాల్‌రెడ్డితో కలిసి పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో సిఎస్ శాంతికుమారి మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలు గ్రామగ్రామానా పండుగ వాతవరణంలో జరుగుతున్నాయని అన్నారు. ఇంకా పద్నాలుగు రోజుల పాటు వివిధప్రభుత్వశాఖల వారిగా కార్యక్రమాలు జరగాల్సి ఉందని అన్నారు. సంగారెడ్డిజిల్లాలో ఈసీజన్‌లో రెండులక్షల టన్నుల వరిని పండించడం నిజంగా గర్వించదగ్గ విషయమని అన్నారు. ఇది ఆశ్చర్యాన్ని కలిగించే విషయమని అన్నారు. ప్రభుత్వ తీసుకుంటున్న సాగునీటి నిర్ణయాల ఫలితంతో రైతులకు మేలు జరిగిందని అన్నారు. సంగారెడ్డిజిల్లాతో నాకు అనుబంధంఉందని గుర్తుచేశారు. గతంలో ఉమ్మడి మెదక్‌జిల్లాకు కలెక్టర్‌గా పనిచేశానని గుర్తుచేశారు.జిల్లా ప్రజల సమస్యలు పరిష్కరించడానికి తనవంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మంజూశ్రీజైపాల్‌రెడ్డి, కలెక్టర్ ఎ.శరత్,రాష్ట్ర చేనేత అబివృద్ధి సంస్థ చైర్మేన్ చింతప్రభాకర్,ఎస్పీ రమణకుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, విమలవి రేశం,ప్రమీలప్రకాష్,ఎంపిపి సరళాపూల్లారెడ్డి,జడ్పీటిసి కొండల్‌రెడ్డి, ఆత్మకమీటి చైర్మేన్ కృష్ణాగౌడ్,బిఆర్ఎస్‌పార్టీ నాయకులు కంది, చెమ్నాపూర్ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

నందిగామలో గాలి వాన బీభత్సం

-రోడ్డుపై నిలిపి ఉన్న కారుపై పడ్డ ప్లెక్సీ బ్యానరు

-తృటిలో తప్పిన భారీ ప్రమాదం

నందిగామ జూన్8,ప్రభాతవార్త :
మండల కేంద్రమైన నందిగామలో గురువారం సాయంత్రం భారీ ఈదురు గాలులకు చెట్లు,రోడ్డు పక్కన ఉన్న ప్లేక్సీ బాన ర్లు విరిగిపడ్డాయి.గాలివానతో మొదలై అరగంటపైగా వడగండ్లు పడి భీభత్సం సృష్టించింది.నందిగామ మండల కేంద్రం బస్ స్టాండ్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసి సోనియా గాంధీ భారీ ప్లెక్సీ ఈదురు గాలులకు రహదారి పై నలిపి ఉన్న షిఫ్ట్ కారుపై పడింది.నందిగామకు చెందిన కారు యజమాని గడ్డమీది రమేష్ కారు నిలిపి పక్కనే ఉన్న హోటల్‌లో టీ తాగడానికి వెళ్లినట్లు చెప్పారు.భారీ ప్లేక్సీ కారు పై నుండి తోలగించడానికి అరగంట పాటు శ్రమించాల్సి వచ్చిం దన్నారు.కారు పాక్షికంగా దెబ్బతింది.ప్రమాద సమయంలో రహదారి పై ఎవరైనా వచ్చి ఉంటే ప్రాణపాయం జరిగే ఉండే దని అక్కడున్నవారు భయాందోళన వ్యక్తం చేశారు.

దళితరత్న అవార్డు గ్రహీత ఆనందంకు ఘన సన్మానం

పూడూరు, జూన్ 8, ప్రభాతవార్త :
హైకోర్టు న్యాయవాది కడుమూరు ఆనందంకు ప్రభుత్వం జాతీయ అంబేధ్కర్, దళితరత్న అవార్డులు అందజేయడం అభినందనీయమని పలువు రు వక్తలు పేన్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి జాతీయ అంబేధ్కర్, దళిత రత్న అవార్డులు అందుకున్న హైకోర్టు న్యాయవాది కడుమూరు ఆనందంను గురువారం పూడూరు మండలం పరిధిలోని మన్నెగూడ సమీపంలోగల వ్యవ సాయ క్షేత్రంలో శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతంనుండి సమాజసేవలో అం చలంచలుగా ఎదిగిన ఆనందం ప్రజాసేవకోసం మరింత దృష్టి పెట్టాలని సూ చించారు.ఈ కార్యక్రమంలో దళితరత్న అవార్డు గ్రహిత దేవనోనిగూడెం వెంక టయ్య,మాజీ సర్పంచ్ శంకరాచారి,నాయకులు వెంకట్‌రెడ్డి,భాను,పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మండల యువజన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నరేష్

పూడూరు, జూన్ 8, ప్రభాతవార్త :
పూడూరు మండల యువజన కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కండ్లపల్లి గ్రామానికి చెందిన నరేష్,వైస్ ప్రెసిడెంట్‌గా కంకల్ గ్రామానికి చెందిన వీరేష్ లు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.ఈ మేరకు గురువారం పూడూరు మండల కేంద్రం సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో వికారాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు,పూడూరు పిఎసిఎస్ చైర్మన్ పట్లోళ్ల సతీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేందర్ చేతులమీదుగా నియామక పత్రాలను అందుకున్నారు.ఈ సందర్భంగా నరేష్,వీరేష్‌లు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి మండల పార్టీ బాధ్యతలు అప్పగించిన జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సతీష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్,సుభాష్,ఎంపిటిసి ఆరీఫ్,నాయకులు నవీన్,సురేందర్,సైఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల అధ్యాపకుల భర్తీ ప్రక్రియ వాయిదా

బషీరాబాద్,జూన్ 08,ప్రభాతవార్త: ఆదర్శ పాఠశాల,కళాశాలలో అధ్యాపకుల నియామకాలను వాయిదా వేస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఆ పాఠశా ల ప్రిన్సిపల్ అల్తమాష్ జాంగీర్ ను వివరణ కోరగా ఏడి ఆదేశాల మేరకు వాయిదా వేస్తున్నట్లు సమాధానం అందించారు.మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 20 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ తెలిపారు. దారఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు తాండూర్ మండలం జిన్గర్తి ఆదర్శ పాఠశాలలో నేడు డెమో తరగతులు నిర్వహించనుండంగా ఈ ప్రక్రియ వాయిదా వేయటంతో అభ్యర్థులకు ఫోన్ ద్వారా సమచారం అందించారు.తదుపరి ప్రకటన వచ్చాక సమాచారం అందిస్తామన్నారు.

ఆరోపణలు: ఆదర్శ పాఠశాల,కళాశాలలో అధ్యాపకుల నియామకాలకు ప్రకటన విడుదల చేసి వాయిదా వేయటంతో దరఖాస్తుదారులు అధికారుల తీరుపై ఆరోపణలు చేస్తున్నారు.తాండూర్ నియోజకవర్గానికి చెందిన అధికార పార్టీ నాయకుడు ఏడికి ఫోన్ చేసి నియమకాలను వాయిదా వేయించినట్లు విశ్వాసనీయ సమాచారం. అధ్యాపకుల నియామకాల్లో కూడా రాజకీయమా అంటూ దరఖాస్తుదారులు విమర్శలు చేస్తున్నారు.

సొంత నిధులతో బతుకమ్మ ఘాట్ వద్ద షెడ్డు నిర్మాణం

కొత్తూర్, జూన్ 8, ప్రభాతవార్త :
కొత్తూర్ మండల పరిధిలోని పెంజర్ల గ్రామంలో రూ.2లక్షల నిధులతో సర్పంచ్ మామిడి వసుందరమ్మ బతుకమ్మ ఘాట్ వద్ద షెడ్డును నిర్మించారు. నిర్మాణం పూర్తి కావడంతో ఉప సర్పంచ్ పి.రమేష్, ఎంపీటీసీ అంజమ్మలతో కలిసి షెడ్డును ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ వసుంధరమ్మ మాట్లా డుతూ.... మాపై నమ్మకంతో మమ్మల్ని ఎన్నుకున్న ప్రజలకు నిరంతరం గ్రామాభివృద్ధికి కృషి చేయడానికి తమవంతు సహా యంగా తమ సొంత నిధులతో గ్రామాల అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా నేడు కూడా రూ.2లక్షల రూపాయల వ్యయంతో బతుకమ్మ ఘాటు వద్ద షెడ్డు నిర్మించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్య లు రాధిక గణేష